తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
# ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ | సోమవారం-03- నవంబర్ 2025 | సంపుటి : 3 | సంచిక : 155 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో
# పారదర్శకతకు ప్రాధాన్యం

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలు క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తన ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామం, పట్టణానికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా సమర్థవంతంగా పని చేయాలని సంబంధిత శాఖల అధికారులను సీఎం ఆదేశించారు.

ఫ్లాగ్‌షిప్ అభివృద్ధి, సంక్షేమ పథకాల పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం కొత్తగా నియమించిన సలహాదారుడు బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డికి అప్పగించింది. ఈ నియామకంతో పథకాల అమలు మరింత వేగవంతం అవుతుందని, జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహించి లోటుపాట్లు గుర్తించి వెంటనే పరిష్కరించాలనే బాధ్యత ఆయనపై ఉందని అధికారులు తెలిపారు.

ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ పథకాల ద్వారా మహిళల సాధికారత, రైతుల సంక్షేమం, విద్యార్థుల అభివృద్ధి, వృద్ధులు మరియు బలహీన వర్గాలకు రక్షణ కల్పించడం లక్ష్యమని సీఎం తెలిపారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా, ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం వారికి ఉపయోగపడేలా ఉండాలని సీఎం దృష్టిసారించారు. పథకాల అమలులో ఎక్కడైనా అవినీతి, నిర్లక్ష్యం చోటుచేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమగ్ర పాలన ద్వారా తెలంగాణను ముందుకు తీసుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.




# చరిత్ర సృష్టించిన భారత అమ్మాయిలు

## ఫైనల్లో దక్షిణాఫ్రికాపై భారత్ ఘనవిజయం

- షెఫాలీ వర్మ దుమ్మురేపిన బ్యాటింగ్.. బౌలింగ్‌లోనూ అదరగొట్టింది
- దీప్తి శర్మ ఫైవ్ వికెట్లతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది
- కెప్టెన్ లారా వోల్వార్ట్ ఒంటరి పోరాటం వ్యర్థమైంది
- భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన భారత బ్యాటర్ల దూకుడు
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షెఫాలీ, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ దీప్తి శర్మ
- భవిష్యత్తు ఛాంపియన్లకు స్ఫూర్తిదాయకం ఈ విజయం.. ప్రధాని మోదీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

సెమీస్‌లో సూపర్ విక్టరీతో ఫైనల్‌లో అడుగుపెట్టిన భారత్.. ఫైనల్‌లోనూ మరుపురాని ప్రదర్శన చేసింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. ఓపెనర్ షెఫాలీ వర్మ (87; 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (58; 58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (45; 58 బంతుల్లో 8 ఫోర్లు) రాణించడంతో దక్షిణాఫ్రికాకు భారత్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం 299 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకు పరిమితం అయింది. కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) ఒంటరి పోరాటం చేసింది. అనెరి డెర్క్‌సెన్ (35), తజ్మిన్ బ్రిట్స్ (23), సునె లూస్ (25) పరుగులు చేశారు.

మిగతా 8లో

## కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలి: మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

త్వరలో జరగబోతున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా పరిగణిస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ ఉప ఎన్నిక రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి కీలక పరీక్షగా భావించాలని ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. "గత రెండేళ్లుగా మన ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అమలు చేస్తున్న పథకాలు ప్రజల మనసులను గెలుచుకున్నాయి.

మిగతా 2లో



## మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి

### కాంగ్రెస్ అరాచకంపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మణుగూరు పట్టణంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి దహనం చేసిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గూండాల రాజ్యం ప్రబలిందని ఆయన విమర్శించారు.

ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్, "ప్రజాస్వామ్యంలో రాజకీయ భిన్నాభిప్రాయాలు సహజం కానీ, ప్రత్యర్థి పార్టీలపై దాడులు, ఆస్తుల ధ్వంసం అసహ్యం. ఇది కాంగ్రెస్ పార్టీ దుస్సహ పాలనకు నిదర్శనం. రాష్ట్రం మొత్తంలో రౌడీయిజం, హింస పెరిగిపోతోంది" అని అన్నారు.

సంఘటన విషయం తెలుసుకున్న వెంటనే కేటీఆర్, జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావుతో ఫోన్‌లో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "60 లక్షల బీఆర్ఎస్ కుటుంబమంతా మణుగూరు శ్రేణులతో ఉంది. భయపడకండి, ధైర్యంగా నిలబడండి. త్వరలోనే మణుగూరును స్వయంగా సందర్శిస్తాను" అని భరోసా ఇచ్చారు.

మిగతా 2లో

## ఎస్‌బీఐ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సాధారణ సమావేశం



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

హైదరాబాద్ సర్కిల్ పరిధిలోని ఎస్‌బీఐ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సాధారణ సమావేశం నేడు కాచిగూడలోని మున్నూరు కాపు భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు, బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డా. లక్ష్మణ్ మాట్లాడుతూ.. "బ్యాంకింగ్ రంగంలో వెనుకబడిన వర్గాల ప్రతినిధులు మరింతగా ముందుకు రావాలి. సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, మరియు సామాజిక న్యాయం లక్ష్యంగా ఇలాంటి సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి" అని పేర్కొన్నారు.

సమావేశానికి ప్రధాన అతిథులుగా ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ సహదేవన్ రాధాకృష్ణన్,

మిగతా 2లో



## కూకట్‌పల్లికి నల్లచెరువు మణిహారం

- హైడ్రా రూపుదిద్దిన అద్భుత సుందరత

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

కూకట్‌పల్లిలోని నల్ల చెరువు గతంలో మురికి కూపంగా మారి చెత్తతో నిండిపోయిన ప్రదేశం కాగా, ఇప్పుడు హైడ్రా ఆధ్వర్యంలో మణిహారంగా రూపుదిద్దుకుంటోంది. ఈ నెలాఖరుకే చెరువును సర్వాంగసుందరంగా తీర్చిదిద్దే పనులు పూర్తి కానున్నాయి. చెరువును పూర్తిగా తవ్వి, వర్షపు నీటితో నింపిన హైడ్రా, చుట్టుపక్కల పరిసరాలను ఆధునికంగా అభివృద్ధి చేస్తోంది.

2లో

## బీహార్‌లో ఎన్నికల హోరాహోరీ

### ఎండీఏ సల్ప పత్రం రైతులకు డబుల్ ఆనందం : నరేంద్ర మోడీ



నవాదా, (తెలంగాణ ముచ్చట్లు):

బీహార్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల వేడిలో రాజకీయ పార్టీల ప్రకటనలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీహార్‌లోని నవాదా సభలో ప్రసంగిస్తూ, ఎన్డీఏ సల్ప పత్రం రాష్ట్రంలోని రైతులు, పశుపాలకులకు డబుల్ లాభాలు అందిస్తుందని ప్రకటించారు.

మిగతా 2లో

## భారత అంతరిక్ష రంగం మరో మైలురాయిని చేరింది

### విజయవంతంగా అంతరిక్షంలోకి సీఎంఎస్–03



శ్రీహరికోట, (తెలంగాణ ముచ్చట్లు): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరోసారి చరిత్ర సృష్టించింది. దేశంలోనే అత్యంత భారీ కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎంఎస్–03ను స్వదేశీ రాకెట్ ఎల్‌వీఎం–3 ఎం5 సాయంతో విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి శనివారం తెల్లవారుజామున ఆకాశాన్ని చీల్చుకుంటూ ఎగసిన రాకెట్ దృశ్యం దేశవ్యాప్తంగా ఆనంద తరంగాలను రేపింది.

2లో

# కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలి: మహేష్ కుమార్ గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు ఆ విజయవంతమైన పాలన ఫలితాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలి" అని అన్నారు.
ఆయన కార్యకర్తలకు సూచిస్తూ.. "మీ పరిధిలో ఉన్న స్నేహితులు, బంధువులు, పరిచయస్తులతో వ్యక్తిగతంగా సంప్రదించి, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమం గురించి వివరించండి. నవీన్ యాదవ్ గారికి ఓటు వేయడం ద్వారా అభివృద్ధి కొనసాగింపుకు మద్దతు ఇవ్వాలని ప్రజలను ఒప్పించండి" అని పిలుపునిచ్చారు. "ఉప ఎన్నిక ప్రచారానికి ఇంకా వారం రోజులు మాత్రమే ఉన్నాయి. ఇది చాలా కీలకమైన సమయం. ప్రతి ఒక్క కార్యకర్త తానే అభ్యర్థి అనుకున్నట్టుగా కష్టపడి, ప్రచారంలో చురుకుగా పాల్గొంటే, కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కాంగ్రెస్ విజయతీరాలకు చేర్చడంలో మనందరం ఒక కుటుంబంలా కృషి చేద్దాం" అని అన్నారు.





## మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

"కాంగ్రెస్ పార్టీ రౌడీ మూకలు ఎంతగా అరాచకానికి పాల్పడినా, ప్రజలు వీరి అసలు స్వరూపాన్ని గుర్తించేస్తున్నారు. గ్రామాల నుంచి రాజధాని దాకా రౌడీల రాజ్యం కొనసాగుతోంది. కానీ ఈ అహంకారానికి, ఈ దుర్వ్యవస్థకు చరమగీతం పాడే రోజు చాలా దూరంలో లేదు" అని తీవ్రంగా హెచ్చరించారు.



## భారత అంతరిక్ష రంగం మరో మైలురాయిని చేరింది

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రయోగం ద్వారా ఇస్రో మరోసారి తన సాంకేతిక ప్రతిభను ప్రపంచానికి చాటింది. ఈ సందర్భంగా ఇస్రో సోషల్ మీడియా వేదికల ద్వారా "ఇది గర్వించదగిన క్షణం! #ఎల్‌వీఎం 3ఎం5 రాకెట్ #సీఎంఎస్ 03 ఉపగ్రహాన్ని విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. భారత అంతరిక్ష ప్రయాణంలో మరో మైలురాయిగా నిలిచింది." అని పేర్కొంది. సీఎంఎస్-03 ఉపగ్రహం ద్వారా దేశంలోని కమ్యూనికేషన్, ప్రసార, నావిగేషన్ వ్యవస్థలు మరింత బలపడనున్నాయి. భారత భూభాగంతో పాటు పరిసర ప్రాంతాలకు కూడా అత్యాధునిక సేవలను అందించడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది.
ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలియజేస్తూ "భారత అంతరిక్ష రంగం నిరంతరం నూతన శిఖరాలను అధిరోహిస్తోంది. మన శాస్త్రవేత్తల ప్రతిభ, కృషి, నిబద్ధత దేశ అభివృద్ధికి ప్రేరణగా నిలుస్తోంది" అని పేర్కొన్నారు.
ఇస్రో శాస్త్రవేత్తలు సాధించిన ఈ ఘన విజయం భారత్ అంతరిక్ష రంగాన్ని ప్రపంచస్థాయిలో మరింత ఉన్నతస్థితికి చేర్చిందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

## ఎస్‌బీఐ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సాధారణ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)



అలాగే జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ సభ్యుడు భువన్ భూషణ్ కమల్ హాజరయ్యారు. ఉద్యోగుల సంక్షేమం, ఆర్థిక స్థితిగతులు, బ్యాంకింగ్ రంగంలో ఓబీసీ వర్గాల అభివృద్ధి అవకాశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమావేశంలో పెద్ద సంఖ్యలో ఓబీసీ ఉద్యోగులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు కోసం మున్నూరు కాపుల ఐక్యం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మూసాపేట్‌లోని మెజెస్టిక్ గార్డెన్స్‌లో నేడు నిర్వహించిన మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరితంగా సాగింది.
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని నిర్ధారించేందుకు మున్నూరు కాపు, కాపులు ఏకతాటిపైకి వచ్చారు. సభలో పాల్గొన్న నాయకులు నవీన్ యాదవ్ గెలుపు కాంగ్రెస్ బలాన్ని పెంచడమే కాకుండా సమాజ గౌరవానికి చిహ్నంగా నిలుస్తుందని పేర్కొన్నారు.
సమావేశం ముగింపులో సమాజ ప్రతినిధులు ఏకగ్రీవంగా నవీన్ యాదవ్‌కు మద్దతు ప్రకటించి, ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని నిర్ణయించారు.
ఈ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు శ్యామ్ మోహన్, ఈరవత్రి అనిల్, వినయ్, ఆకుల లలిత, కేకే మహేందర్ రెడ్డి, గాలి అనిల్ కుమార్, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, సత్తు మల్లేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## కూకట్‌పల్లికి నల్లచెరువు మణిహారం

(మొదటి పేజీ తరువాయి)



హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆదివారం చెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఎక్కడా అంతరాయం లేకుండా ఉండేలా పర్యవేక్షించాలన్నారు. భద్రతా పరంగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, చిన్నారుల కోసం ప్లే ఏరియాలు, పెద్దవారు విశ్రాంతి తీసుకునేలా గజబోలు, బెంచీలు నిర్మించాలని సూచించారు. చెరువు చుట్టూ మెడిసినల్ ప్లాంట్స్ నాటడం ద్వారా ఈ ప్రదేశం ఆరోగ్యవంతమైన వాతావరణంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఆరు నెలల్లో మురికి చెరువునుంచి ఆహ్లాదకర జలాశయం**

ఒకప్పుడు ఆక్రమణలతో, నిర్మాణ వ్యర్థాలతో నిండిపోయిన నల్ల చెరువు నేడు హైడ్రా కృషితో పిక్నిక్ స్పాట్‌గా మారింది. వర్షాల కారణంగా నిండుకుండలా మారిన ఈ చెరువు సుందర దృశ్యాలతో స్థానికులను ఆకట్టుకుంటోంది. వారాంతాల్లో వందలాది మంది ఇక్కడకు చేరుకుని సేదతీరుతున్నారు. పిల్లలు ఆడుకుంటూ ఆనందిస్తుండగా, పెద్దలు వాకింగ్ ట్రాక్‌లో నడుచుకుంటూ విశ్రాంతిని ఆస్వాదిస్తున్నారు.

**16 ఎకరాలనుండి 30 ఎకరాల విస్తీర్ణం.. కొత్త రూపంలో నల్ల చెరువు**

ఒకప్పుడు కేవలం 16 ఎకరాలకు పరిమితమైన నల్ల చెరువును హైడ్రా అధికారులు 30 ఎకరాల వరకు విస్తరించారు. చెరువులోకి చొచ్చుకుపోయిన వ్యాపార షెడ్లను తొలగించి, నిర్మాణ వ్యర్థాలను, పూడికను తొలగించడం ద్వారా చెరువు లోతు 4 మీటర్లకు పెరిగింది. దీతో చెరువు రూపురేఖలు పూర్తిగా మారాయి. మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్న హైడ్రా అధికారులు, బతుకమ్మ ఆటల కోసం ప్రత్యేక వేదిక, గంగలో బతుకమ్మలను కలపడానికి ప్రత్యేక చిన్న కుంటను కూడా ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక ప్రజలు చెరువు పునరుద్ధరణపై సంతోషం వ్యక్తం చేస్తూ, హైడ్రా కృషిని అభినందించారు. ఈ మార్పు కూకట్‌పల్లికి మాత్రమే కాకుండా, మొత్తం నగరానికి ఆదర్శంగా నిలిచే పర్యావరణ పునరుద్ధరణ ప్రాజెక్ట్‌గా నిలిచిందని హైడ్రా అధికారులు తెలిపారు.



## హైదరాబాద్‌లో ఆదివారం వర్షం ధాటికి నగర జీవనం స్తంభన

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాజధాని హైదరాబాద్‌లో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన వర్షం నగర వాతావరణాన్ని చల్లబరచినా, రోడ్లపై వాహనదారులకు ఇబ్బందులు కలిగించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం నమోదైంది.
కుత్బుల్లాపూర్, బహదూర్‌పల్లి, సూరారం, షాపూర్‌నగర్, జీడిమెట్ల, బాలానగర్, జగద్గిరిగుట్ట, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గండిమైసమ్మ, దుండిగల్, సుచిత్ర ప్రాంతాల్లో వాన పడింది. అలాగే కూకట్‌పల్లి, హైదర్‌నగర్, జేఎన్టీయూ, మూసాపేట, ప్రగతినగర్, బాచుపల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, ఆల్విన్ కాలనీ, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారంలోనూ వర్షం కురిసింది. అల్వాల్, ప్యాట్నీ, ప్యారడైజ్, బేగంపేట, మారేడ్‌పల్లి, యూసుఫ్‌గూడ, వెంకటగిరి, ఎస్‌ఆర్‌నగర్, సనత్‌నగర్, రహమత్‌నగర్, అమీర్‌పేట, ఎర్రగడ్డ, కృష్ణానగర్, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లోనూ వర్షం కురవడంతో పలుచోట్ల నీటి నిల్వలు ఏర్పడ్డాయి.
అకస్మాత్తుగా కురిసిన వర్షంతో రోడ్లపై వాహనాలు నత్తనడకన కదలగా, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనదారులు తీవ్రంగా ఇరుక్కుపోయారు. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిచిపోయినట్లు సమాచారం.

## బీహార్‌లో ఎన్నికల హోరాహోరీ

(మొదటి పేజీ తరువాయి)

మోదీ మాట్లాడుతూ.. "బీహార్‌లో నా రైతు, పశుపాలక సోదర సోదరీమణుల కోసం ఎన్డీఏ సాంకల్ప పత్రం రెండు రెట్లు ఆనందం తెచ్చింది. కేంద్రం ఇస్తున్న పీఎం రైతు సన్మాన్ నిధి రూ.6,000కు అదనంగా, రాష్ట్రంలో మళ్లీ సుశాసన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మరో రూ.3,000 అందిస్తాం" అని హామీ ఇచ్చారు.
ఇదిలా ఉండగా, బీహార్ ఎన్నికల్లో దేశంలోనే అత్యంత అవినీతిపరులైన రెండు కుటుంబాల మధ్య ఘర్షణ మొదలైందని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రతి బూత్‌లో ఆర్జేడీని ఓడించాలని సంకల్పించిందని మోదీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నవాదా జనసభలో విపరీతమైన జనసంద్రం హాజరై మోదీకి మద్దతు తెలిపింది. ఈ సందర్భంలో ఆయన "బీహార్ ప్రజలు మళ్లీ సుశాసన ప్రభుత్వం రావాలని మనసారా కోరుకుంటున్నారు. మీ ఆశీర్వాదం మాకు బలం ఇస్తుంది" అని అన్నారు.
రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, మోదీ చేసిన ఈ హామీ, రైతు సంక్షేమ వాగ్దానం ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని చెబుతున్నారు.





తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
సోమవారం - 03 - నవంబర్ 2025




## కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, నవంబర్ 2 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీ అభివృద్ధి కోసం అన్ని విధాలా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం కాప్రా డివిజన్ పరిధిలోని కాప్రా చెరువు అలుగు నుంచి ఎల్లారెడ్డిగూడ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులతో పాటు, శ్రీ సాయి శివ నగర్ ఆర్టీసీ కాలనీలో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటని తెలిపారు. కాలనీల్లో ఉన్న రహదారులు, డ్రైనేజ్ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకుని, సంబంధిత అధికారులతో కలిసి త్వరితగతిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.“ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం. ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనికి నిరంతరం శ్రమిస్తాను” అని ఎమ్మెల్యే చెప్పారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక వాసులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాగారం నూతన మద్యం దుకాణం పై జంట వాదాలు

- **మహిళల ఆందోళన – యాజమాన్య ధృఢ నిర్ణయం**

**నాగారం, నవంబర్ 2 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ వద్ద నూతన మద్యం దుకాణం ఏర్పాటు పై స్థానిక మహిళలు, కాలనీ వాసులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. నాగారం-రాంపల్లి మెయిన్ రోడ్ వై జంక్షన్ వద్ద, రోడ్ నంబర్ 1,2 ప్రాంతంలో ఏర్పాటు కానున్న ఈ మద్యం దుకాణం కారణంగా కాలనీ వాతావరణం దెబ్బతింటుందని, చిన్నపిల్లల దవాఖాన, కృష్ణవేణి స్కూల్ సమీపంలో ఉన్నందున భవిష్యత్తులో అక్రమాలు, అసాంఘిక చర్యలు పెరగవచ్చని వారు ఆందోళన వ్యక్తం చేశారు.సుమారు 400కి పైగా కుటుంబాలు నివసించే ఈ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేయరాదని వాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నాగారం మున్సిపాలిటీ కమిషనర్ మరియు ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. శుక్రవారం మార్కెట్ ప్రాంతం కావడం వల్ల రద్దీ అధికంగా ఉండే ఈ ప్రాంతంలో మద్యం దుకాణం మంజూరు చేయడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని వాసులు పేర్కొన్నారు.

ప్రభుత్వ నిబంధనలతోనే ముందుకు: యాజమాన్యం ఈ సందర్భంగా నూతన మద్యం దుకాణ యాజమానులు పవన్ రెడ్డి, జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. "ప్రభుత్వ నిబంధనల మేరకు, పూర్తి అధికారిక అనుమతులతోనే మద్యం దుకాణం ఏర్పాటు చేస్తున్నాము. ఇంతకుముందు ఇదే రోడ్డులో దుకాణం నడిచినట్లే, ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల ప్రకారం కొత్త షాపు నడపబడుతుంది" అని తెలిపారు.నిరసన నేపథ్యంలో కీసర పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. మద్యం దుకాణం ప్రారంభానికి ఇంకా ఒక నెల సమయం ఉండగా, ఇరు వర్గాలు ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలు పాటించాలని సంబంధిత పోలీసు అధికారులు సూచించినట్లు సమాచారం.

కాలనీవాసుల ఆందోళన Vs యాజమాన్య నిశ్చయం

మద్యం దుకాణం ఏర్పాటుపై ప్రాంతీయ మహిళలు, వాసుల్లో ఆగ్రహం పెరుగుతుండగా, యాజమాన్యం ప్రభుత్వ అనుమతుల ఆధారంగా ముందుకు సాగుతామని స్పష్టం చేస్తోంది. ఈ వ్యవహారం పై వచ్చే రోజుల్లో మరింత చర్చ జరగే అవకాశముంది

## విద్యుత్ వినియోగదారుల దినోత్సవం


**కీసర డివిజన్ విద్యుత్ అధికారుల ప్రజలతో సమావేశం**

**కీసర, నవంబర్ 2 (తెలంగాణ ముచ్చట్లు)**: కీసర డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తోంది. సోమవారం ఉదయం 10.30 గంటలకు నాగారం వద్ద కె.కె. గార్డెన్ ఎదురుగా ఉన్న విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఈ సమావేశం జరగనుంది.ఈ సందర్భంగా వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, అర్జీలు, సలహాలను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని అధికారులు తెలిపారు. బిల్లుల సమస్యలు, వోల్టేజ్ లోపాలు, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, మీటర్ లోపాలు, కొత్త కనెక్షన్లు మరియు ఇతర సేవలకు సంబంధించిన అంశాలు ఈ సమావేశంలో చర్చించబడనున్నాయి. “ప్రజల ఫిర్యాదులు వెంటనే స్వీకరించి, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం” అని డివిజనల్ ఇంజనీర్ తాళ్లపల్లి లింగయ్య తెలిపారు. ఈ సమావేశానికి ఏఈలు, జేఈలు మరియు లైన్ స్టాఫ్ తదితర అధికారులు హాజరుకానున్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని సమావేశానికి హాజరై తమ సమస్యలను తెలియజేయాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేసింది.

వినియోగదారులకు సూచనలు

బిల్లులు లేదా మీటర్ వివరాలు వెంట తీసుకురావాలి ఫిర్యాదు వివరాలు రాతపూర్వకంగా ఇచ్చితే వేగంగా పరిష్కారం గృహాలయాలు,వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులు హాజరు కావచ్చును

# మూడు దశాబ్దాలైనా వంగవీటి మోహనరంగ జ్ఞాపకం చెరగలేదు





- **మూడున్నరేళ్ల ఎమ్మెల్యే.**
- **ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పేరు.**

**సత్తుపల్లి, నవంబర్ 2 (తెలంగాణ ముచ్చట్లు):** కేవలం మూడున్నరేళ్లపాటు ఎమ్మెల్యేగా సేవలందించిన వంగవీటి మోహనరంగ మరణించి మూడు దశాబ్దాలు గడిచినా ఆయన పేరు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిందని, ఆయన తనయుడు విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగ 7 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాన్ని ముఖ్య అతిథిగా హాజరైన వంగవీటి రాధాకృష్ణ ఆవిష్కరించారు.

విగ్రహ ఆవిష్కరణ అనంతరం పట్టణంలో సుమారు 400 ద్విచక్ర వాహనాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ, నా తండ్రి వంగవీటి మోహనరంగ కేవలం మూడున్నరేళ్లపాటు ఎమ్మెల్యేగా సేవలందించినా, ప్రజల గుండెల్లో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. కాపు శక్తి ఏకం అయితే ప్రపంచాన్నే శాసించే స్థాయికి ఎదగగలము అన్నారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ, రాజ్యాధికారమే లక్ష్యంగా కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి అన్నారు. జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు మాట్లాడుతూ, కాపులంతా ఒకే తాటిపై నడిస్తే సమాజం బలపడుతుంది అన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ, వంగవీటి మోహనరంగ ప్రజానాయకుడు. ఆయన ఆశయాలు ఈ తరాలకు స్ఫూర్తినిస్తాయి అన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ, ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఏకైక రాజకీయ నాయకుడు వంగవీటి మోహనరంగ అని పేర్కొన్నారు.

తరువాత రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ ఆవరణలో జరిగిన వన సమారాధన కార్యక్రమంలో పలువురు నాయకులు మున్నూరు కాపు కుల ఐక్యత, అవునత్యం, సమాజాభివృద్ధి గురించి వివరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని అలరించాయి.

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి జల్లిపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శెట్టి రంగారావు, పసుపులేటి దేవేందర్, గోవిందు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు, నర్సయ్య, మంజుల, గుంటుపల్లి శ్రీదేవి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ వీరబాబు, ప్రముఖ వైద్యులు గండికోట రమాకాంత్, కొండూరి రామ్ హరీష్, రామిశెట్టి సుబ్బారావు, తోట సుజల రాణి గణేష్, పి.ఎల్. ప్రసాద్, సుంకర వాసు, పెద్దిరెడ్డి పురుషోత్తం, బత్తుల రాంబాబు, జల్లిపల్లి మురళి, నల్లాకుల సూరిబాబు, వి.ఎం.ఆర్. యూత్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లపై కఠిన పోరాటం ఈటల రాజేందర్





**బంజారాహిల్స్,నవంబర్ 2 (తెలంగాణ ముచ్చట్లు):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిక్ష కాదు, మాకు రాజ్యాంగబద్ధ హక్కు అని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని కళింగ భవన్‌లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈటల రాజేందర్,

“ఉద్యమాలకు పుట్టినిల్లు తెలంగాణ. మన సమాజం ఎప్పుడూ చైతన్యంతో ఉంటుంది. అన్యాయం, అసమానతలను తట్టుకోదు” అని అన్నారు.జేఏసీ రాజకీయాలకు అతీతంగా ఉండాలి జేఏసీ అందరిది కావాలి, ఒకే సిద్ధాంతం — బీసీలకు న్యాయం సాధించటమని అన్నారు. రాజకీయ నాయకుడు కాకుండా నిక్కచ్చిగా నడిపే నాయకత్వం జేఏసీలోకి రావాలని సూచించారు. “అన్ని పార్టీలను భాగస్వామ్యులుగా చేసుకుంటేనే ఉద్యమం విజయవంతం అవుతుంది” అని గుర్తు చేశారు.బీసీ సీఎం ఎప్పుడెప్పుడు?“స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏళ్లయ్యాయి. తెలంగాణలో ఇప్పటివరకూ బీసీ సీఎం ఎందుకు రాలేదు? మనకే పెద్ద సంఖ్య ఉన్నా మనం అధికారం ఎందుకు పొందలేకపోయాం అనేది మనం ఆలోచించుకోవాలి” అని ప్రశ్నించారు.డబ్బు రాజకీయం నిర్మూలన

డబ్బుతో ఎన్నికలు గెలిచే వ్యవస్థను జేఏసీ ఎదిరించాలని సూచించారు.

“డబ్బు రాజకీయాలు ఉన్నంతకాలం ప్రజా ప్రతినిధిత్వ నాణ్యత దెబ్బతింటుంది. డబ్బులు ఎరవేసేవారు ఉన్నంతకాలం నిజమైన సామాజిక నాయకులు గెలవడం కష్టం” అని అన్నారు.బీసీలకు మంత్రివర్గంలో వాటా తప్పనిసరి కేవలం స్థానిక సంస్థల్లోనే కాదు, చట్టసభలలో, మంత్రివర్గంలోనూ బీసీలకు తగిన ప్రాతినిధ్యం అందాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.ఉద్యమానికి సంపూర్ణ మద్దతు “ఈ పోరాటం కోట్ల మంది భవిష్యత్తుకు సంబంధించినది. ఆశయాన్ని సాధించే వరకు ఆగకండి. మీ సంకల్పానికి నేను సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాను” అని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

# నారాయణ స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్..!






**విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన అతిథులు.**

**సత్తుపల్లి, నవంబర్ 2 (తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి నారాయణ పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో సమావేశం (ఎస్ఎల్సి) ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ రామదేవి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రత్యేక అతిథిగా ఏజీఎం రాంకీ పాల్గొని విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు తమ విద్యా ప్రయాణాన్ని స్వయంగా వివరించి, తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకున్న విషయాలను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ నైపుణ్యాలు, సంభాషణ మరియు ప్రదర్శన సామర్థ్యాలు పెంపొందించడం ప్రధాన ఉద్దేశమని అతిథులు తెలిపారు.

విద్యార్థులు తమ బలహీనతలను గుర్తించి, అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ఈ సమావేశం సాయపడుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ముగ్గురి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌డి విభాగాధిపతి స్వాతి లక్ష్మి, సమన్వయకర్త వినోద, ఆర్ఐ క్రాంతి కుమార్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ప్రధానోపాధ్యాయులు రామమూర్తి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో నేర్చుకునే తపనను పెంచి, భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగడానికి దోహదం చేస్తాయి అని అన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఆన్‌లైన్ బెట్టింగ్ బారిన పడి విద్యార్థి ఆత్మహత్య



**ధర్మసాగర్,నవంబర్02(తెలంగాణ ముచ్చట్లు):** ధర్మసాగర్ మండలం ఉనికిచెర్ల గ్రామంలో ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో చిక్కుకున్న యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, ఉనికిచెర్లకు చెందిన చీమల రజిత, చంద్రయ్య దంపతుల కుమారుడు చీమల రాకేష్ (22) వాగ్దేవి కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఇటీవల ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లలో రమ్మీ ఆటకు అలవాటు పడి, పలు మొబైల్ లోన్ యాప్‌ల ద్వారా భారీ మొత్తంలో అప్పులు చేశాడు. ఆ మొత్తం డబ్బును రమ్మీ ఆటలో పోగొట్టుకున్నాడు.

తరువాత అప్పులు తీర్చలేక లోన్ యాప్ నిర్వాహకులు డబ్బు కోరడంతో మానసిక ఒత్తిడికి గురైన రాకేష్ అక్టోబర్ 30న రాత్రి 11 గంటల సమయంలో వ్యవసాయ పనుల కోసం తెచ్చి పెట్టుకున్న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. ఈ ఘటనపై ధర్మసాగర్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## ఇందిరా మహిళా స్త్రీ శక్తి టీ స్టాల్ ప్రారంభోత్సవం

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 2, తెలంగాణ ముచ్చట్లు;** చింతకాని గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో పొదుపు సంఘం ద్వారా దేశ బోయిన భాగ్యలక్ష్మి కి మంజూరైన ఇందిరా మహిళా స్త్రీ శక్తి టీ స్టాల్ ను మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అమలు చెస్తున్న ప్రభుత్వ పథకాలు మహిళల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల తహసిల్దార్ బాబ్జి ప్రసాద్ చింతకాని కరెంట్ సబ్ స్టేషన్ ఏ.ఈ ఖమ్మం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ , మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ ,ఆత్మ కమిటీ డైరెక్టర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు చింతకాని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్. కెఅబ్దుల్ మజీద్ మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎస్.కె కాసిం చెన్నకేశవ స్వామి దేవాలయ కమిటీ నెంబర్లు దేశ బోయిన వెంకటేశ్వర్లు తోము బిక్షం పెద్దగౌడ్ల వెంకటనారాయణ చెరుకుపల్లి రాంబాబు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టా శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు మరికంటి బసవయ్య బచ్చు వెంకట్ నరసయ్య కోలా శ్రీను ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



## శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ & శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగరాజుకు ఆర్థిక సహాయం

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 2, తెలంగాణ ముచ్చట్లు;** ఈనెల 8న గోవాలో జరుగునున్న నేషనల్ యూత్ గేమ్స్ ఛాంపియన్ షిప్ కు ఎంపికైన ఖోఖో ఆటగాడు నాగరాజు కు శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ &శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ తరఫున ఆర్థిక సహాయం అందించడమైనది ఖమ్మం జిల్లా వైరా మండలం గొల్లెన పాడు గ్రామానికి చెందిన సిలువేరు నాగరాజుకు తండ్రి లేకపోవటం బాధాకరం కాగా విషయం తెలుసుకున్న శ్రీ దక్ష ప్రజాపతి టీం ఆర్థిక సహాయాన్ని అందించి ఖోఖో ఆటలో గెలిచి రావాలని ప్రోత్సహించడమైనది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ జిల్లా అధ్యక్షులు తిగుళ్ళ వెంకటరమణ గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ సొసైటీ ట్రెజరర్ కొలిచేలం చిరంజీవి యూత్ విభాగం పొరళ్ళ కృష్ణ తో పాటుగా సిలువేరు శ్రీను గాజులపరపు శ్రీను సిలివేరు సైదులు సిలువేరు శ్రీనివాసరావు గాజులపరపు ఉపేందర్ రావు సిలువేరు నరసింహారావు సిలివేరు సతీష్ సిలువేరు నాగేశ్వరరావు గాజులపరపు రామకోటి గాజులపరపు నాగేశ్వరరావు పాల్గొని తండ్రి లేని నాగరాజు ను ప్రోత్సహించిన వారిని అభినందించారు

## ఆశయం శాశ్వతం.. లక్ష్యం తాత్కాలికం.. ఆచరణ కీలకం

- **పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**



**ఖమ్మం బ్యూరో, నవంబర్ 2, తెలంగాణ ముచ్చట్లు;** ఆశయం శాశ్వతం, లక్ష్యం తాత్కాలికం కాగా ఆచరణ కీలకం అని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో ఆశయం లక్ష్యంఆచరణ అనే అంశంపై క్లాస్ బోధించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మనుషులందరికీ ఆశయం శాశ్వతం, సమానం అని పల్లా కొండలరావు అన్నారు. ప్రకృతిని ప్రజలను కాపాడుకోవడమే ఈ ప్రపంచంలో అత్యుత్తమ ఆశయమన్నారు. ఆశయానికి ప్రయాణం మాత్రమే ఉంటుంది తప్ప గమ్యం ఉండదన్నారు. ఎప్పటికప్పుడు మెరుగైన సమాజం నిర్మించుకోవడం, అంతరాలు, అసమానతలు,పీడన, దోపిడి, ఆధిపత్యం తొలగించుకునేలా ప్రజల్లో చైతన్యం పెంచేలా స్టడీ సర్కిల్ సభ్యులు కృషి చేయాలని కోరారు. ప్రకృతిని ప్రజలను కాపాడేందుకు ఉపయోగపడే వివిధ అంశాలపై చర్చించడం, క్లాసులను బోధించే టీచర్లను తయారుచేయడం లక్ష్యంగా పెట్టుకుని పని విభజన చేసుకుని లక్ష్య సాధన దిశగా ఆచరణ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. పని విభజనలో భాగంగా ఈరోజు నేనేం చేయాలి అనేది వర్క్ ఎక్స్పీరియన్స్ డైరీ వ్రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఆశ ఆకాశంలో పని పాతాళంలో ఉంటే ఏ లక్ష్యం సాధించలేమన్నారు. లక్ష్య సాధనలో ఆచరణే కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతతో పని చేసి సమిష్టిగా శ్రమిస్తే లక్ష్యం సాధించడం తేలిక అవుతుందన్నారు. లక్ష్యం తాత్కాలికం, మధ్యంతరం , దీర్ఘకాలికం అనేవిగానూ వ్యక్తిగత, సమిష్టి లక్ష్యాలుగా ఉంటుంటాయనీ అయితే అంతిమంగా ఏ లక్ష్యమైనా ఆశయానికి లోబడి ఉండాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత, గండు సైదులు, మురళీ, ఉప్పర శ్రీను, బూర్గుల అప్పాచారి, చలమల హరికిషన్ రావు, గుగులోతు నరేష్, ఏసుపోగు బాబు, రామారావు , బిళ్ళా విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉపాధి.. డాక్టర్ కాపా మురళీకృష్ణ



**ఖమ్మం బ్యూరో,నవంబర్ 2, తెలంగాణ ముచ్చట్లు;** మహిళలు ఆర్థికంగా తోడ్పాటును ఇచ్చే విధంగా కుట్టు మిషన్లు ఉపయోగపడతాయని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రి నందు వైరాకు చెందిన ఇద్దరు నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ లు అందజేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ఎంతో మంది మహిళలకు వారి ఉపాధికు ఉపయోగపడే విధంగా పలు రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరిగిందని భవిష్యత్తులో నిజమైన' నిరుపేదలకు ఇదేవిధంగా సహకారం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని' ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్, కోఆర్డినేటర్ యు. శ్యాంబాబు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ తదితరులు పాల్గొని వైరాకు చెందిన పఠాన్ గౌస్ బేగం షేక్ చెన్న పుల్లాభి లకు కుట్టుమిషన్లు అందజేశారు

## తుఫాన్ బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- **తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా హింగే భాస్కర్**



**ఎల్కతుర్తి,నవంబర్02(తెలంగాణ ముచ్చట్లు):** తుఫాన్ కారణంగా తీవ్రమైన నష్టాలను ఎదుర్కొన్న రైతులకు ప్రభుత్వం తగిన సాయం అందించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా,ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ అన్నారు.ఆదివారం ఆయన రైతు రక్షణ సమితి బృందంతో కలిసి ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాల్లో పంట నష్టాన్ని పరిశీలించారు. రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలుసుకొని, పొలాల్లోని నష్టాన్ని స్వయంగా చూశారు. పొలాటి సంపత్ రావు అనే రైతు 10 ఎకరాల్లో పంట నష్టం, రాజేశ్వరరావు 5 ఎకరాల వరి పంట వాగులో కొట్టుకుపోవడం వంటి ఘటనలను పరిశీలించారు.

ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు రూ.10 వేల పరిహారం రైతుల నష్టాన్ని ఏమాత్రం పూడ్చలేదని ఆయన పేర్కొన్నారు. కనీసం ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలని, పంట బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన, మొలకెత్తిన వడ్లను కూడా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు.రైతుల కోసం తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరంగా పోరాటం చేస్తుందని, రైతుల పక్షాన నిలబడే ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వం అవుతుందని హింగే భాస్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు ఇరువాల సాంబయ్య, బుగ్గ బాబు, చల్లూరి వేణు, సారయ్య, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.


## ప్రారంభానికి సిద్ధమైన ఓపెన్ జిమ్ సెంటర్

- **అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు**
- **యువతకు శారీరక దృఢత్వం, ఆరోగ్య పరిరక్షణకు ముందడుగు**





**ఎల్కతుర్తి,నవంబర్02(తెలంగాణ ముచ్చట్లు):** ఎల్కతుర్తి గ్రామ యువతకు శారీరక దృఢత్వం, ఆరోగ్య పరిరక్షణలో కొత్త శకం ప్రారంభమవుతోంది. గ్రామపంచాయతీ ఆవరణలో ఆధునిక సదుపాయాలతో ఓపెన్ జిమ్ సెంటర్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించిన హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా, ఆ నిధులతో జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి కీలకపాత్ర పోషించారు. యువతలో ఆరోగ్య అవగాహన, క్రీడాస్ఫూర్తి పెంపుకు దోహదం చేసే ఈ జిమ్ సెంటర్ త్వరలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఆధునిక పరికరాలతో రూపుదిద్దుకున్న ఈ జిమ్ సెంటర్ గ్రామ యువతకు ప్రేరణగా నిలవనుందని స్థానికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు, శనిగరపు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ మండ. సుమన్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోడిశాల రాజయ్య, గూడెల్లీ నవీన్ కుమార్, మండ. రాజేష్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు నివాసంలో రేగళ్ల సతీష్‌రెడ్డి, యువజన నేతల పరామర్శ



**హైదరాబాద్, నవంబర్ 2 (తెలంగాణ ముచ్చట్లు):** మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకుడు రేగళ్ల సతీష్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో, సతీష్ రెడ్డి పాటు కొప్పుల కుమార్, గిల్బర్ట్, సురేష్ నాయక్, ప్రవీణ్ తదితరులు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి చేరుకున్నారు.హరీష్‌రావు తండ్రి దివంగత సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు . ఇలాంటి విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు రేగళ్ల సతీష్‌రెడ్డి పేర్కొన్నారు.



# కమ్మ జాతి వైభవానికి ప్రతీక పూజ్యులు ఎన్టీఆర్

- ఆత్మ గౌరవానికి పౌరుషానికి చిరునామా కమ్మ జాతి
- కుత్బుల్లాపూర్ లో కమ్మ సేవా సమితి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 2, తెలంగాణ ముచ్చట్లు:** ఆదివారం కుతుబుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న కమ్మ జాతి నేడు ప్రపంచ వ్యాప్తంగా ఐటీ రంగం విద్యా వైద్యం వ్యాపార రంగంలో బలమైన ముద్ర వేశామని ,సొంత కులంతో పాటు తోటి కులాలను అభివృద్ధి బాట పట్టించిన చరిత్ర కమ్మ జాతి సొంతమని వెల్లడించారు.
ఆత్మ గౌరవానికి పౌరుషానికి కేరాఫ్ గా కమ్మ జాతి నిలిచిందని ,ముందు తరాలకు ఆదర్శంగా ఉండేలా కమ్మ జాతి వైభవం దేదీప్యమానం గా వెలగాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు.



# ముప్పారం వాగులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**ధర్మసాగర్,నవంబర్02(తెలంగాణ ముచ్చట్లు):** ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో ఆదివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వాగులో తేలియాడుతూ కనిపించింది. ఈ దృశ్యం చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ధర్మసాగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం దానిని పోస్ట్ మార్టం నిమిత్తం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు.మృతుడి వివరాలు తెలియరాలేదని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు.



# మృతుని కుటుంబానికి మేఘన్న చేయూత

**పెద్దమందడి,నవంబర్02(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పానుగంటి చిన్న కొములయ్య అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మృతుని కుటుంబానికి 5000/రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల సహాయం అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్దయ్య, మధిర శ్రీశైలం, మన్నేపురెడ్డి వెంకటయ్య, ప్రతాప్ రెడ్డి, కావాలి కృష్ణ, బాలస్వామి, ఎల్లయ్య, హనుమంతు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జన్మదిన వేడుకలు

**ఖమ్మం బ్యూరో ,నవంబర్ 2, తెలంగాణ ముచ్చట్లు;** తెలుగుదేశంపార్టీ లో ఆది నుండి నేటి వరకూ ఎందరో నాయకులు పార్టీని వీడిన పసుపు జెండా వదలక అనేక పదవుల్లో పార్టీకి సేవలందించిన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్, మరియు మధిర ఇంచార్జ్ పార్టీ సీనియర్ నాయకుడు, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ప్రజా వైద్య శాల స్థాపించి 50 సంవత్సరాల నుండి వైద్య సేవలు అందిస్తున్న సీనియర్ వైద్యులు వారి 85 వ జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లాలో పలు టీడీపీ కార్యాలయాలలో ఘనంగా జరిగాయి వారికి టీడీపీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్ట్ వృత్తికి చెడ్డపేరు తెచ్చేవారిని సహించేది లేదు

- ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తిరుమలాయపాలెం అధ్యక్షులు సత్యనారాయణ.



**ఖమ్మం బ్యూరో,నవంబర్.2, తెలంగాణ ముచ్చట్లు;** స్వప్రయోజనాల కొరకు ప్రయత్నిస్తూ వ్యక్తిగతంగా కొందరిని టార్గెట్ చేసి బ్లాక్ మెయిల్ పాల్పడుతూ జర్నలిస్టు వృత్తికి చెడ్డపేరు తెచ్చే విధంగా పాల్పడే వారిని సహించేది లేదని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తిరుమలాయపాలెం ప్రెస్ క్లబ్ చైర్మన్ పసలాది సత్యనారాయణ తెలిపారు. తిరుమలాయపాలెంలో ఆదివారం ప్రెస్ క్లబ్ కమిటీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ నియమ నిబంధనలను విస్మరిస్తున్న జర్నలిస్టులు గుజ్జ రామకృష్ణ. గోవింద వెంకట్. మేకల నాగరాజులను తిరుమలాయపాలెం ప్రెస్ క్లబ్ నుంచి తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. విలేకరులు నిస్వార్థంగా నిబద్ధతతో ప్రజా సమస్యల పరిష్కారానికి వార్తల ద్వారా కృషి చేయాలని కోరారు. పరిశోధనాత్మక కథనాలు సమస్య ఆత్మక కథనాలు మానవీయ కథనాలు రాసి విలేకరులు మంచి పేరు తెచ్చుకోవచ్చని ఆయన వివరించారు. విలేఖరి వృత్తి అనేది ఆర్థిక సంపాదనతో కూడుకున్నది కాదని ఇతర వృత్తుల్లో పనిచేసుకునే వారు కూడా జర్నలిస్ట్ గా కొనసాగడం తప్పేమీ కాదని ఆయన వివరించారు. మంచి వార్తలు రాసే దమ్మున్న విలేఖరికి ఎప్పటికీ మంచి పేరు ఉంటుందని విలేకరు రాసే వార్తలను ప్రజలు అధికారులు గమనిస్తుంటారని గ్రహించాలని సూచించారు. తప్పుడు వార్తలు రాస్తూ టార్గెట్ చేసుకొని కొందరిని బ్లాక్ మెయిల్ కు ప్రయత్నిస్తూ విలేకరులకు చెడ్డ పేరు తెచ్చే వారిపై అవసరమైతే అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసి వారిపై చర్యలు తీసుకునే విధంగా తమ ప్రెస్ క్లబ్ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు పోలెపొంగు నాగరాజు, సహాయ కార్యదర్శి కొలిశెట్టి వేణు, యడవల్లి నాగరాజు,ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు బోడపట్ల సతీష్,నవిల బాబు,పోలే పొంగు వెంకన్న,గోవింద సురేష్,ఎల్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర్లకు గుట్టలపై హక్కులు కల్పించాలి

## జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య



**పెద్దమందడి,నవంబర్02తెలంగాణ ముచ్చట్లు):** వడ్డెరలకు గుట్టలపై హక్కులు కల్పించాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో నిర్వహించిన వడ్డెర గ్రామ నూతన కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను భూమయ్య అభినందించారు. అనంతరం గ్రామంలో వడ్డెరలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ..ఎన్నో ఏళ్లుగా కుల వృత్తి ఆధారంగా జీవనం సాగిస్తున్న వడ్డెరలను దేవర్ల గుట్టపై రాయి కొట్టకుండా నిషేధించడం అన్యాయమని విమర్శించారు. దేవర్ల గుట్టపై చెట్లు నరికినా, మట్టి తీయినా ఫారెస్ట్ అధికారులకు కనిపించదా అని ప్రశ్నించారు. సాధారణ వడ్డెరపై మాత్రమే చర్యలు ఎందుకు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న వడ్డెర కమ్యూనిటీ హాల్ పనులను త్వరగా ప్రారంభించాలని సూచించారు. వడ్డెరుల హక్కుల సాధన కోసం తన వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. వడ్డెరుల కులవృత్తికి చేయూతగా ప్రభుత్వం గుట్టలపై హక్కులు కల్పించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మనిగిళ్ళ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్టగిరి వెంకటయ్య, నాయకులు ఈశ్వర్, శేఖర్, గణేష్ చెంద్రయుడు, గ్రామ అధ్యక్షులు యం. కురుమన్న, ప్రధాన కార్యదర్శి మొగులయ్య, రామకృష్ణ, ఆంజనేయులు, బాలయ్య, యాదయ్య, కురుమయ్య, నాగరాజు, వెంకటేష్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వక్క సాగుకు శ్రీకారం చుట్టిన మంత్రి తుమ్మల

## తెలంగాణలో వక్క సాగుతో రైతాంగానికి మార్గదర్శిగా మారిన మంత్రి తుమ్మల..

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 2, తెలంగాణ ముచ్చట్లు;** ఏ శుభకార్యం జరిగినా తమల పాకు లో వక్క పెట్టి తాంబూలం ఇవ్వడం హిందూ సాంప్రదాయం....వక్కను తమల పాకులో పాన్ గా తింటారు.ఇంతకీ వక్క సాగు ఎలా మొదలైంది..?.మన దేశంలో వక్క సాగు ఎప్పటినుంచి సాగులో ఉంది.?వక్క సాగులో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రాలు ఏవీ.?వక్క సాగుతో రైతాంగంకు లాభాల పంట నిజమేనా?తెలంగాణ లో వక్క సాగుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఎలా శ్రీకారం చుట్టారు?పామాయిల్ కొబ్బరి తోటల్లో అంతరపంటగా వక్క సాగు రైతాంగంకు ఎలా అదనపు లాభాలు పండిస్తుంది.?ఆధునిక సాగు పద్దతుల్లో అంతరపంటల సాగుతో రైతాంగానికి మంత్రి తుమ్మల ఎలా మార్గదర్శిగా మారారు?వక్క సాగు పై ప్రత్యేక కథనం.
వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పరిచయం అక్కర్లేని పేరు.రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం మంత్రిగా ఉన్న తుమ్మల రాజకీయాల్లోనే కాదు వ్యవసాయ రంగంలో లక్షలాది రైతుల తలరాత మార్చే ఆధునిక వాణిజ్య పంటల సాగుకు బాటలు వేసి రైతాంగంకు మార్గదర్శిగా మారారు.పామాయిల్ సాగుకు బాటలు వేసి యావత్ తెలంగాణ లో పామాయిల్ సాగు విస్తరణలో తనదైన ముద్ర వేసిన తుమ్మల.. పామాయిల్ కొబ్బరి తోటల్లో అంతర పంటల సాగులో వక్క సాగుకు శ్రీకారం చుట్టారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో గల తన వ్యవసాయ క్షేత్రం లో వక్క సాగు చేపట్టారు తుమ్మల.ప్రస్తుతం కాపు రావడంతో రైతాంగం తుమ్మల సాగు చేస్తున్న వక్క సాగుపై ఆసక్తి గా ఉన్నారు.





వక్క సాగు చరిత్ర ఇలా...
వక్క మొక్క ఇది అరేకేసి కుటుంబానికి చెందిన తాటి చెట్టు జాతి.వక్క ను అరేకా గింజలుగా పిలుస్తారు. ఇది మన దేశ పంట కాదు.మలేషియా ఫిలిప్పిన్స్ దేశాల్లో మొదట సాగు మొదలైంది.మన దేశంలో వేద కాలం నుంచి వక్క సాగు ఉన్నట్లు ఆధారాలున్నాయి.ఆగ్నేయాషియా నుంచి వక్క సాగు భారతదేశానికి చేరినట్లు చరిత్ర ఉంది.భారతీయ ఆయుర్వేద గ్రంధాలు అరేకా గింజలను సాంప్రదాయ ఔషదంగా వినియోగం ఉంది.
మన దేశంలో అత్యధికంగా వక్క సాగు చేస్తున్న రాష్ట్రం కర్నాటక.218 హెక్టార్లలో వక్క సాగులో కర్నాటక మొదటి స్థానంలో ఉండగా కేరళ లో వంద హెక్టార్లు అస్సాం 68 హెక్టార్లు మేఘాలయం 17 హెక్టార్లు దేశ వ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 500 హెక్టార్ల లో వక్క సాగులో ఉంది.
యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ లెక్కల ప్రకారం అరేకా వక్క గింజల ఉత్పత్తిలో మన దేశం మొదటి స్థానంలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తిలో మన దేశ వాటా 54 శాతం ఉంది.వక్క సాగుకు కర్నాటక శివమొగ్గ ప్రసిద్ధి చెందింది.
వక్క సాగు లాభాలు ఇలా...
వక్క మొక్క జీవిత కాలం 60 నుంచి వంద ఏళ్లు ఉంటాయి.నాటిన నుంచి ఫలాలు ఇవ్వడానికి నాలుగు ఏళ్ల నుంచి ఎనిమిది ఏళ్లు సమయం పడుతుంది.వక్క చెట్టు ఒకే కాండం మాదిరి 30 మీటర్లు వరకు పెరుగుతుంది.గింజను కలిగిన పండు నారింజ రంగులో గుడ్డు లేదా ఓవల్ ఆకారంలొ ఉంటుంది.వక్క పంట సిరులు కురిపిస్తుంది.ఎకరాకు పది క్వింటాల వరకు దిగుబడి ఉంటుంది.క్వింటా ధర 45 వేల వరకు ఉంది.ఎకరాకు నాలుగైదు లక్షలు ఆదాయం ఉంటుంది.వక్క మొక్క ఒక మొక్క నాలుగు నుంచి 7 కేజీల వరకు ఉత్పత్తి ఇస్తుంది.ఎకరాలో 400 మొక్కలు సాగు చేయోచ్చు.వక్క ఔషధ ప్రయోజనాలు చూస్తే ల్యూకో డెర్మా...కుష్టు...దగ్గు పిట్స్ ఒబెసిటీ లో వినియోగిస్తారు.
కర్నాటక లో వక్క సాగు గూర్చి తెలుసుకున్న తుమ్మల తన వ్యవసాయ క్షేత్రంలో పామాయిల్ సాగులో అంతరపంటగా వక్క సాగు కు శ్రీకారం చుట్టారు. తుమ్మల వక్క సాగు విషయం తెలిసిన మిగతా పామాయిల్ రైతులు అంతర పంటగా వక్క సాగు పై ఆసక్తిగా ఉన్నారు.ఒక్క సారి వక్క మొక్క నాటితే అరవై నుంచి వంద ఏళ్లు దిగుబడులతో రైతాంగంకు అదనపు లాభాలు.ఎకరాలకు నాలుగైదు లక్షల ఆదాయం ఉండటంతో రైతాంగం వక్క సాగు పై మక్కువ గా ఉన్నారు. పామాయిల్ సాగు కు బాటలు వేసి లక్షల మంది రైతుల తలరాత మార్చిన తుమ్మల తన సొంత వ్యవసాయ క్షేత్రంలో ఆధునిక పద్దతుల్లో వాణిజ్య పంటల సాగుకు శ్రీకారం చుట్టి ఆ పంటల సాగు విజయవంతం అయ్యాక మిగతా రైతులను ప్రోత్సహిస్తూ రైతాంగంకు మార్గదర్శిగా మారారు వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల. రైతుగా పామాయిల్ సాగు.. అంతరపంటలుగా కోకో....వక్క....జాజికాయ సాగు కు శ్రీకారం చుట్టి రైతాంగానికి వాణిజ్య పంటల సాగుకు బాటలు వేసి సిరులు కురిపించే సాగుతో రైతాంగం తలరాత మార్చారు తుమ్మల.వ్యవసాయ శాఖా మంత్రిగా ఉన్న తుమ్మల వ్యవసాయ రంగంలో ఆధునిక పంటల సాగుకు బాటలు వేస్తూ తెలంగాణ రైతాంగం కష్టాలు కడగండ్లు లేని సిరులు కురిపించే పంటల సాగుకు బాటలు వేస్తున్న మంత్రి తుమ్మల పై రైతాంగం ప్రశంసలు కురిపిస్తున్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

- వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు



**పెద్దమందడి,నవంబర్02(తెలంగాణ ముచ్చట్లు):** రైతులు లాభసాటి వ్యవసాయం చేయాలంటే నాణ్యమైన వరి విత్తనాలను వాడటం అత్యవసరమని వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు అధికారులు సూచించారు. పెద్దమందడి మండల పరిధిలోని పామిరెడ్డి పల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి సాగుచేసిన వరి పంటను బెంగాల్ ప్రాంతానికి చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు స్థానిక వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి మాట్లాడుతూ..డి.ఆర్. ఆర్-75 సీడ్ వరి విత్తనాలను వాడడంతో అధిక దిగుబడి వచ్చింది. ఒక్క ఎకరాకు సుమారు 50 క్వింటాళ్ల వరకూ పంట దిగుబడి నమోదైంది అని తెలిపారు.
దిగుబడి అధికంగా రావడంతో జిల్లాలోని వివిధ గ్రామాల నుండి రైతులు పెద్దఎత్తున వచ్చి ఈ వరి పంటను పరిశీలించారు. వారు సీడ్ విత్తనాల వివరాలు తెలుసుకున్నారు.
రైతులకు నాణ్యమైన వరి విత్తనాలు అవసరమైతే ఫోన్ నంబర్: 9908161633 కు సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.
అధిక దిగుబడి కోసం తప్పనిసరిగా నాణ్యత కలిగిన విత్తనాలను మాత్రమే వాడాలని సూచించారు.



# మొంతా తుఫాను దెబ్బతిన్న మిరప తోటలను పరిశీలించిన.. ఉద్యానవన శాఖ అధికారి

**ఖమ్మం బ్యూరో,నవంబర్ 2, తెలంగాణ ముచ్చట్లు;** తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో మెంతా తుఫాను ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న మిరప తోటలను శనివారం ఉద్యానవన శాఖ హార్టికల్చర్ అధికారిణి హెచ్ ఈ ఓ వినోద పరిశీలించారు. ఈ సందర్శనలో రైతులతో పాటు భాజపా నాయకులు ఆపతి వెంకట రామారావు పాల్గొని తుఫాను ప్రభావిత తోటలను పరిశీలించారు.
తుఫాను తీవ్రత వలన అన్నారుగూడెం మరియు పరిసర గ్రామాల్లో మిరప తోటలు నేల వాలిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆపతి వెంకట రామారావు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ కి ఫోన్ ద్వారా తెలియజేశారు. ప్రస్తుతం రైతులు కూలీలను పెట్టి తోటలను తిరిగి నిలబెట్టే పనిలో నిమగ్నమై ఉన్నారని, దీనివల్ల వారికి అదనపు ఖర్చులు వస్తున్నాయని ఆయన వివరించారు.
"మిరప తోటలు తిరిగి పుంజుకుంటాయో లేదో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రభుత్వం అన్ని మిరప తోటలను విస్తృతంగా పరిశీలించి, ప్రతి ఎకరానికి తగిన నష్టపరిహారం రైతులకు అందించాలని మా విజ్ఞప్తి" అని ఆపతి వెంకట రామారావు పేర్కొన్నారు. ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రైతుల సమస్యలను సానుకూలంగా విని, ప్రభుత్వానికి తక్షణ నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో బీరెల్లి సామేలు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పిన్ని వీరయ్య, బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు, గోవిందు సురేష్, గోవిందు బాబు, విసన్నపల్లి వెంకటి, మల్లేడి రామారావు,బట్టు జనార్ధన్, సుదర్శన్, ప్రకాశం, బీరెల్లి సుధాకర్ తదితర రైతులు పాల్గొన్నారు.

# ఈ వారం ఫోకస్ చేయాల్సిన 2 పీఎస్యూ స్టాక్స్!

ప్రముఖ దలాల్ స్ట్రీట్ బ్రోకరేజ్ సంస్థ ఐసీఐసీఐ సెక్యూరిటీస్‌కు చెందిన సాంకేతిక విశ్లేషకుడు దర్మేశ్ షా, వచ్చే వారం పెట్టుబడిదారులు దృష్టి పెట్టాల్సిన రెండు లార్జ్ క్యాప్ పబ్లిక్ సెక్టార్ కంపెనీలను సూచించారు. ఈ రెండు పీఎస్యూ షేర్లకు కొనుగోలు సూచనతో పాటు లక్ష్య ధర, నష్టనివారణ ధరలను కూడా ప్రకటించారు. ఈ షేర్లలో పెట్టుబడి పెట్టడం లాభదాయకమవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.
ఈ జాబితాలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఉన్నాయి.



ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్
దర్మేశ్ షా ప్రకారం, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ షేరుకు రూ.179 లక్ష్య ధర, రూ.154 నష్టనివారణ ధర సూచించారు. శుక్రవారం ముగిసిన మార్కెట్ లావాదేవీలలో ఈ షేరు 1.68 శాతం పెరిగి రూ.166.25 వద్ద ముగిసింది.
52 వారాల గరిష్ఠ ధర రూ.167.10, కనిష్ఠ ధర రూ.110.72గా నమోదైంది.
గత ఏడాదిలో ఈ కంపెనీ షేరు 20 శాతం లాభాన్ని వాటాదారులకు అందించింది.
ప్రస్తుతం ఈ సంస్థ మార్కెట్ విలువ రూ.2.34 లక్షల కోట్లుగా ఉంది.
భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్
ఈ షేరుకు దర్మేశ్ షా రూ.466 లక్ష్య ధర, రూ.398 నష్టనివారణ ధర సూచించారు.
శుక్రవారం మార్కెట్ ముగిసే సమయానికి ఈ షేరు 3.98 శాతం పెరిగి రూ.426.20 వద్ద నిలిచింది.
52 వారాల గరిష్ఠ ధర రూ.436, కనిష్ఠ ధర రూ.240.25గా ఉంది. గత ఏడాదిలో ఈ కంపెనీ షేరు 50 శాతం లాభాన్ని వాటాదారులకు అందించింది.
ప్రస్తుతం మార్కెట్ విలువ రూ.3.12 లక్షల కోట్లుగా ఉంది. దర్మేశ్ షా వ్యాఖ్యానిస్తూ — "ఈ రెండు పీఎస్యూ సంస్థల షేర్లు సాంకేతికంగా బలమైన స్థితిలో ఉన్నాయి. దీర్ఘకాలిక పెట్టుబడిదారులు వీటిని పరిశీలించవచ్చు. వచ్చే వారాల్లో మంచి లాభాల అవకాశముంది" అన్నారు. రాబోయే వారం మార్కెట్లో పెట్టుబడిదారుల దృష్టి ఈ రెండు లార్జ్ క్యాప్ పీఎస్యూ షేర్లపైనే కేంద్రీకృతం కానుంది.

# వాట్సాప్ మెసేజ్‌తో కుప్పకూలిన వ్యక్తి..

## రూ.22 కోట్ల ట్యాక్స్ నోటీసు!




నేటి కాలంలో వాట్సాప్ మన జీవితంలో అంతర్భాగమైపోయింది. స్నేహితులు, బంధువులు, సహచరులతో రోజు వందలాది మెసేజ్‌లు పంపించుకోవడం సహజమే. కానీ ఒక వ్యక్తికి మాత్రం ఆ వాట్సాప్ చాట్‌నే జీవితం మీద దెబ్బ తీసింది. ఏకంగా రూ.22 కోట్లకు సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ నోటీసులు అందడంతో షాక్ అయ్యాడు. కారణం - అతని పేరుతో ఉన్న ఒక వాట్సాప్ చాట్!
ఢిల్లీకి చెందిన ఆ వ్యక్తి పేరు ఒక రియల్ ఎస్టేట్ కంపెనీపై ఐటీ దాడుల్లో బయట పడిన మొబైల్ డేటాలో కనిపించింది. అందులో పెట్టుబడులు, వడ్డీలు, 'రిటర్న్స్ స్కీమ్'కు సంబంధించిన వివరాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ చాట్ ఆధారంగా సదరు వ్యక్తి రూ.22 కోట్లు పెట్టుబడి పెట్టారని భావించిన ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖ ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 153C, 69 కింద నోటీసులు జారీ చేసింది.
అయితే ఆ వ్యక్తి ఈ ఆరోపణలను ఖండిస్తూ — "వాట్సాప్ చాట్ నా ఫోన్ నుంచి కాదు, ఇతరుల నుంచి తీసుకున్న డేటా మాత్రమే. ఇది ఎలాంటి చట్టపరమైన సాక్ష్యం కాదు" అని వాదించాడు. కేసు చివరకు ఢిల్లీ ఇన్‌కమ్ ట్యాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్ వద్దకు వెళ్లింది.
దర్యాప్తులో ట్రిబ్యునల్ కీలక వ్యాఖ్యలు చేసింది. "డిజిటల్ డేటా లేదా వాట్సాప్ చాట్‌లు మాత్రమే సాక్ష్యాలు కావు. వాటికి మద్దతుగా ఒప్పందాలు, పత్రాలు ఉండాలి" అని స్పష్టం చేసింది. ఎన్వలప్‌లలో ఉన్న పేర్లు స్పష్టంగా లేకపోవడంతో కేసును కొట్టివేసింది.
దీంతో ఆ వ్యక్తి ఊపిరిపీల్చుకున్నాడు. అయితే ఈ ఘటన ఒక హెచ్చరికగా మారింది — "వాట్సాప్‌లో ఏమి రాస్తున్నామో జాగ్రత్త.. అవి కోర్టులోనూ సమస్యలు తెచ్చిపెట్టవచ్చు!"

# సీడీఎస్ఎల్ లాభం క్షీణం..

దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న సెక్యూరిటీల డిపాజిటరీ సంస్థ సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సీడీఎస్ఎల్) తాజాగా విడుదల చేసిన రెండవ త్రైమాసిక ఫలితాలు మార్కెట్‌లో చర్చనీయాంశంగా మారాయి. ఈ ఫలితాల ప్రభావంతో సీడీఎస్ఎల్ షేర్లు రేపటి ట్రేడింగ్ సెషన్‌లో పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. గత ఆరు నెలల కాలంలో సీడీఎస్ఎల్ షేరు దాదాపు 20 శాతం వరకు లాభాన్ని అందించగా, తాజాగా లాభాల్లో వచ్చిన స్వల్ప తగ్గుదల మార్కెట్ సెంటిమెంట్‌పై కొంత ప్రభావం చూపే అవకాశం ఉంది.




రెండవ త్రైమాసిక ఫలితాల వివరాలు :
2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సెప్టెంబర్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో సీడీఎస్ఎల్ నికర లాభం 13.6 శాతం క్షీణించి రూ.140.21 కోట్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే కాలంలో లాభం రూ.162.20 కోట్లు కాగా, ఈసారి లాభం తగ్గడం కంపెనీకి స్వల్ప ప్రతికూలతగా భావిస్తున్నారు. అలాగే కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం కూడా 1 శాతం తగ్గి రూ.318.89 కోట్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ ఆదాయం రూ.322.26 కోట్లు.
మార్కెట్‌లో షేర్ ప్రదర్శన :
శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సీడీఎస్ఎల్ షేరు ధర 1.47 శాతం తగ్గి రూ.1,591 వద్ద ముగిసింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.1,989.80 కాగా, కనిష్ఠ స్థాయి రూ.1,047.45గా నమోదైంది. గత ఒక వారం రోజుల్లో షేరు ధర 1 శాతం మేర తగ్గగా, గత నెలలో 7 శాతం లాభాన్ని నమోదు చేసింది. గత ఆరు నెలల్లో 20 శాతం లాభం, ఏడాది కాలంలో 5 శాతం లాభం, ఐదేళ్లలో అద్భుతంగా 585 శాతం లాభాన్ని పెట్టుబడిదారులకు అందించింది.
ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ.33,170 కోట్లుగా ఉంది. లాభాలు తగ్గినప్పటికీ, దీర్ఘకాలిక దృష్టితో పెట్టుబడిదారులు ఇప్పటికీ ఈ షేర్‌పై విశ్వాసం ఉంచుతున్నారని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
సంస్థ నేపథ్యం :
సీడీఎస్ఎల్ దేశంలో ప్రధాన సెక్యూరిటీల డిపాజిటరీగా ఉన్న సంస్థ. ఇది డీమ్యాట్ ఖాతాల పరంగా భారతదేశంలోనే అగ్రగామిగా ఉంది. ఫిబ్రవరి 2022 నాటికి 60 మిలియన్ యాక్టివ్ ఖాతాలను చేరుకున్న తొలి డిపాజిటరీగా రికార్డు సృష్టించింది. ఫిబ్రవరి 1999లో స్థాపించబడిన ఈ సంస్థ ముంబయిని కేంద్రంగా చేసుకుని తమ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా స్టాక్ మార్కెట్ భాగస్వామ్య సంస్థలతో పాటు అనేక బ్యాంకులతో సీడీఎస్ఎల్ భాగస్వామ్యం కలిగి ఉంది.
2025 జూన్ నాటికి ఈ సంస్థలో 403 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. టెక్నాలజీ ఆధారిత సెక్యూరిటీల నిర్వహణ, డీమ్యాట్ సేవలు, ఇన్వెస్టర్ ప్రొటెక్షన్, డిజిటల్ ఆధారిత లావాదేవీలు వంటి రంగాల్లో సీడీఎస్ఎల్ ప్రముఖ స్థానం సంపాదించింది. మొత్తం మీద, లాభాల్లో స్వల్ప తగ్గుదల ఉన్నప్పటికీ, సంస్థ స్థిరమైన ఆదాయ ప్రవాహం, బలమైన పెట్టుబడి ప్రాతిపదిక, మరియు డిజిటల్ సేవల విస్తరణతో రాబోయే త్రైమాసికాల్లో మళ్లీ వృద్ధి సాధించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రేపటి ట్రేడింగ్‌లో సీడీఎస్ఎల్ షేర్ ప్రవర్తనపై పెట్టుబడిదారులు దృష్టి సారించనున్నారు.

# త్వరలో కొత్త ప్రీమియం స్మార్ట్‌ఫోన్!

ప్రపంచ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో అగ్రగామి స్థానాన్ని సొంతం చేసుకున్న షియామీ సంస్థ నుంచి మరో సరికొత్త ప్రీమియం ఫోన్ భారత వినియోగదారుల ముందుకు రానుంది. అత్యాధునిక ఫీచర్లు, ఆకర్షణీయమైన డిజైన్‌తో కూడిన ఈ ఫోన్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.
షియామీ సంస్థ తాజాగా చైనాలో విడుదల చేసిన "షియామీ 17" సిరీస్‌లోని ఫోన్లు మంచి ఆదరణ పొందుతున్నాయి. ఇందులో షియామీ 17, షియామీ 17 ప్రో, షియామీ 17 ప్రో మాక్స్ మోడళ్లు ఉన్నాయి. ఈ సిరీస్‌లో టాప్ మోడల్‌గా ఉన్న షియామీ 17 ప్రో మాక్స్ ఫోన్‌ను త్వరలో భారత మార్కెట్‌లోకి కూడా విడుదల చేయనున్నారు.
ఈ స్మార్ట్‌ఫోన్‌లో అత్యాధునిక సాంకేతికతతో కూడిన ప్రాసెసర్, పెద్ద బ్యాటరీ సామర్థ్యం, వేగవంతమైన చార్జింగ్, రెండు డిస్‌ప్లేలతో కూడిన వినూత్న డిజైన్ ఉండనుంది.



ప్రధాన ఫీచర్లు
6.9 అంగుళాల ప్రైమరీ డిస్‌ప్లే, 2.9 అంగుళాల సెకండరీ డిస్‌ప్లేతో ఆకర్షణీయమైన లుక్
HDR 10 ప్లస్ సపోర్ట్‌తో కూడిన అధిక నాణ్యతా విజువల్ అనుభవం
నీరు, దుమ్ము నిరోధకత కలిగిన డిజైన్ (IP68/IP69)
తాజా ఆండ్రాయిడ్ 16 ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా కొత్త హైపర్ ఓఎస్ 3.0
50 మెగా పిక్సెల్ మెయిన్ కెమెరాతో పాటు ట్రిపుల్ కెమెరా సెట్‌అప్
50 మెగా పిక్సెల్ ఫ్రంట్ కెమెరాతో స్పష్టమైన సెల్ఫీలు, 7500 ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యం, 100 వాట్ల వేగవంతమైన చార్జింగ్
50 వాట్ల వైర్‌లెస్ చార్జింగ్ సదుపాయం
డ్యూయల్ డిస్‌ప్లే టెక్నాలజీతో భిన్నమైన యూజర్ అనుభవం ధరల విషయానికొస్తే, షియామీ 17 ప్రో మాక్స్ బేస్ మోడల్ సుమారు రూ.75,000 నుండి ప్రారంభం కానుందని అంచనా. అధిక ర్యామ్, స్టోరేజ్ ఉన్న మోడళ్ల ధర రూ.79,000 నుంచి రూ.87,000 వరకు ఉండవచ్చని సమాచారం. ప్రస్తుతం షియామీ సంస్థ భారత మార్కెట్‌లో తన కొత్త సిరీస్ ఫోన్ల విడుదలకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేస్తోంది. వినియోగదారుల ఆశలు తీరుస్తుందా? అనే ప్రశ్నకు సమాధానం త్వరలోనే రానుంది.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# రష్మికకు డబుల్ రెమ్యునరేషన్.. 'ది గర్ల్‌ఫ్రెండ్' బృందం హాట్ టాక్

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో దీక్షిత్ శెట్టి హీరోగా నటిస్తున్నాడు. ఈ చిత్రం నవంబర్ 7న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం సినిమా ప్రమోషన్లతో రష్మిక అండ్ టీం బిజీగా ఉంది.

వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని ఈ సందర్భంగా ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ – "'ది గర్ల్‌ఫ్రెండ్' ఒక కాలేజ్‌లో జరిగే ప్రేమకథ. ప్రేక్షకుల మనసులను తాకేలా సినిమా సాగుతుంది. కథ విన్న వెంటనే రష్మిక ఎలాంటి రెమ్యునరేషన్ తీసుకోకుండా ఒకే చెప్పింది. ఆమె డెడికేషన్ చూస్తే మేమంతా ఆశ్చర్యపోయాం. సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధిస్తుందని నమ్ముతున్నాం. రిలీజ్ తర్వాత రష్మికకు మేము రెట్టింపు రెమ్యునరేషన్ ఇవ్వబోతున్నాం," అని చెప్పారు.

ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. రష్మిక అభిమానులు ఈ కామెంట్స్‌పై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ మలయాళ సంగీత దర్శకుడు హేశమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వస్తుండటంతో సినిమా మీద అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.




# అలాంటి పెళ్లి కావాలి నాకు..! ప్రేమంటే టీజర్ ఫన్‌ఫుల్

ప్రియదర్శి, ఆనంది కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'ప్రేమంటే'. 'థ్రిల్ యూ ప్రాప్తిరస్తు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. పాపులర్ యాంకర్ సుమ కీలక పాత్రలో కనిపించనుండటంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. తాజాగా విడుదలైన టీజర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

టీజర్‌లో ప్రియదర్శి, ఆనంది మధ్య చక్కని కెమిస్ట్రీ హైలైట్‌గా నిలిచింది. "మీకేం అంచనాలు లేవు.. మ్యారేజ్ లైఫ్ ఎక్స్‌పెక్టేషన్స్?" అని ఆనందిని అడిగిన ప్రియదర్శి, "ఉదాహరణకు నేను పెళ్లి చేసుకునే అమ్మాయికి నా వల్ల ఎలాంటి సమస్యలు రాకూడదని నేనుకుంటా" అంటాడు. దానికి ఆనంది స్పందిస్తూ — "పెళ్లి తర్వాత లైఫ్ థ్రిల్లింగ్‌గా ఉండాలి.. రోజంతా కోట్లాడుకున్నా, ఎంత కోపమొచ్చినా, చివరికి చాయ్ తాగుతూ మాట్లాడుకొని ప్రేమతోనే పడుకోవాలి.. అట్లాంటి పెళ్లి కావాలి నాకు" అంటుంది.


ఇక ప్రియదర్శి సరదాగా "రమ్య సెకండ్ సెటప్‌లాంటిదేమీ లేదు ప్లీజ్!" అని చెప్పే సీన్ నవ్వులు పంచుతోంది. మొత్తానికి పెళ్లి ముందు భిన్న అభిప్రాయాలు కలిగిన ఇద్దరు వ్యక్తులు - పెళ్లి తర్వాత ఎలా మారతారన్న నేపథ్యంలో ఫన్, భావోద్వేగాలతో కూడిన పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సినిమా రానుందనే సంకేతాలు టీజర్‌లో కనిపిస్తున్నాయి. ప్రియదర్శి పాత్ర కొత్తగా, వినోదాత్మకంగా ఉండబోతుందని టీజర్ స్పష్టంగా చూపిస్తోంది. ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తుండగా, రచన-దర్శకత్వం నవనీత్ శ్రీరామ్‌దే. శ్రీవెంకటేశ్వర సినిమాస్ పతాకంపై జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# బ్రాడ్ పిట్ ని కాపీ కొట్టిన షారుఖ్.. సోషల్ మీడియాలో ట్రోల్స్




బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా నటిస్తున్న అవైటెడ్ చిత్రం "కింగ్" నుంచి దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ నేడు కింగ్ ఖాన్ పుట్టినరోజు కానుకగా సాలిడ్ టైటిల్ గ్లింప్స్ ని రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఇందులో షారుఖ్ లుక్ ఓకే కానీ తన గెటప్ కొన్ని షాట్స్ పై గట్టి ట్రోల్స్ పడుతున్నాయి. ముఖ్యంగా ఇటీవల హాలీవుడ్ లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం ఎఫ్ 1 లో హీరో బ్రాడ్ పిట్ లుక్ ని షారుఖ్ తో అచ్చు గుద్దినట్లు దించేయడంతో కాపీ మరకలు పడ్డాయి. రెండు ఫోటోలు పక్క పక్కన పెట్టి మరీ నెటిజన్లు సోషల్ మీడియాలో మేకర్స్ వీక్ వర్క్ పై కామెంట్స్ చేస్తున్నారు. ఇక కొంచెం అటు ఇటుగా షారుఖ్ హెయిర్ స్టైల్ కూడా బ్రాడ్ పిట్ ని మ్యాచ్ చేయడంతో సిద్ధార్థ్ ఆనంద్ మరోసారి ఇలా బుక్కయ్యాడు. ఇది వరకే సాహో సినిమాలో ఎయిర్ జెట్ సీక్వెన్స్ కూడా పఠాన్ లో షారుఖ్ తో చేయడంపై కూడా ఇలాంటి కామెంట్స్ వచ్చాయి.

# పెద్ది మొదట సింగిల్ రిలీజ్ ఆ రోజే?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. ఈ సినిమా పై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్నాయి. పెద్ది నుండి మొదటి సింగిల్‌ను ఏఆర్ రెహమాన్, నవంబర్ 8, 2025న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో తన ప్రత్యక్ష సంగీత కచేరీలో ప్రదర్శించనున్న విషయం ఇప్పటికే తెలిసిందే. ఐతే, తాజా వార్తల ప్రకారం, ప్రత్యక్ష ప్రదర్శనకు ముందు, నవంబర్ 6, 2025న ఈ పాట డిజిటల్‌గా విడుదల కానుంది.

కాగా, ఇప్పటి వరకూ చరణ్ నుంచి వచ్చిన అన్ని చిత్రాల కంటే.. ఈ సినిమా చాలా భిన్నంగా ఉండబోతుందని టాక్. మొత్తానికి బుచ్చిబాబు రాసిన ఈ సినిమా స్క్రిప్ట్ చాలా భిన్నమైందట. అన్నట్టు 'పెద్ది' వచ్చే ఏడాది మార్చి 27న రిలీజ్ కానుంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. మరి పెద్ది సినిమా ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో చూడాలి. రెహమాన్ ఈ చిత్రానికి స్వరాలు అందిస్తున్నారు.

# 'దేవర-2'లో మరో స్టార్ హీరోయిన్ ?



ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. అటు ఓటీటీలో కూడా అద్భుతంగా అదరగొట్టింది. ఈ నేపథ్యంలో సీక్వెల్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పైగా 'దేవర పార్ట్2' డిసెంబర్ లో షూట్ స్టార్ట్ కాబోతున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ సినిమా పై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. ఈ క్రమంలోనే ఈ సినిమాలో మరో స్టార్ హీరోయిన్ నటించబోతుందని టాక్ నడుస్తోంది. ఆ హీరోయిన్ ప్రియాంక చోప్రా అని రూమర్. మరి ఈ రూమర్ లో ఎంత వాస్తవం ఉందో చూడాలి. కొరటాల శివ మాత్రం 'దేవర పార్ట్2' కథలో చాలా మార్పులు చేశారట. ఇందులో భాగంగానే ప్రియాంక చోప్రా పాత్రను క్రియేట్ చేశారని టాక్. కాగా ఈ మూవీ పార్ట్ 1 లో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్ అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్‌రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. మొత్తానికి ఈ సీక్వెల్ పై భారీ అంచనాలు ఉన్నాయి. మరి ఆ అంచనాలను ఈ సీక్వెల్ ఏ రేంజ్ లో ఆకట్టుకుంటుందో చూడాలి.

# లక్షమందితో గ్లోబ్ ట్రాటర్ కోసం.. రాజమౌళి సెన్సేషనల్ ప్లాన్?




ప్రస్తుతం యావత్తు భారతదేశం మాత్రమే కాకుండా మాస్టర్ మైండ్ దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు ఇంటర్నేషనల్ ఎంట్రీ కోసం ప్రపంచ వ్యాప్తంగా చూస్తున్న వారు అందరికీ ట్రీట్ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్న సినిమా వీరి కలయికలో రాబోతుంది.

అయితే ఈ సినిమా విషయంలో జాప్యం ఎక్కువ అవుతుంది అనుకుంటున్న ఫ్యాన్స్ కి మొదటి బాల్ నే సిక్సర్ కొట్టినట్టుగా రాజమౌళి మైండ్ బ్లాకింగ్ ప్లాన్ లు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నవంబర్ లో గ్రాండ్ ఈవెంట్ ఉంటుంది అని అందరికీ తెలిసిందే. అయితే ఈ ఈవెంట్ ని ఏకంగా లక్షమంది జన సందోహం నడుమ అత్యంత ఘనంగా చేయబోతున్నట్టు ఇప్పుడు వినిపిస్తోంది.

అంతమంది సమక్షంలో రాజమౌళి సినిమా తాలూకా మొదటి ప్రమోషనల్ కంటెంట్ ని అనౌన్స్ చేయనున్నారట. దీనితో ఈ భారీ ఈవెంట్ పైనే అందరి కళ్ళు పడ్డాయి. ఇక గ్లోబ్ ట్రాటర్ మేనియా ఎలా ఉంటుందో ఆరోజు చూడాలి.

# నాగ చైతన్య NC24లో మీనాక్షి చౌదరి పాత్ర ఏమిటి..?

టాలీవుడ్ హీరో అక్కినేని నాగ చైతన్య నటిస్తున్న తాజా సినిమా 'NC24'. ఈ చిత్రాన్ని 'విరూపాక్ష' ఖ్యాతి గల దర్శకుడు కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది. మైథలాజికల్ థ్రిల్లర్ జానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.




తాజాగా మూవీ మేకర్స్ ఒక ఆసక్తికర పోస్టర్‌ను షేర్ చేశారు. "ప్రతీ యాత్ర ఒక రహస్యంతో ప్రారంభమవుతుంది" అంటూ క్యాప్షన్ ఇచ్చి, డార్క్ షేడ్స్‌లో మీనాక్షి చౌదరి బ్యాక్ లుక్‌ను విడుదల చేశారు. రేపు ఉదయం 10:08 గంటలకు ఆమె పాత్ర వివరాలను వెల్లడించనున్నట్లు ప్రకటించారు. ఈ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మీనాక్షి ఏ పాత్రలో కనిపించబోతోందన్న ఆసక్తి ఫ్యాన్స్‌లో పెరుగుతోంది. ఇక మరోవైపు, 'లాపతా లేడీస్' ఫేమ్ నటుడు స్పర్శ్ శ్రీవాత్సవ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నాడు. లాపతా లేడీస్ చిత్రంలో దీపక్ కుమార్‌గా నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ రాజస్థానీ యాక్టర్, ఇప్పుడు టాలీవుడ్‌లో అడుగు పెడుతున్నాడు. ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎస్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. సంగీతం కాంతార ఫేమ్ అజనీశ్ లోక్‌నాథ్ అందిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌పై చైతన్య అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. మైథలాజికల్ థ్రిల్లర్‌తో అక్కినేని హీరో మరోసారి సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక







# చరిత్ర సృష్టించిన భారత అమ్మాయిలు






(మొదటి పేజీ తరువాయి)

భారత బౌలర్లలో దీప్తి శర్మ 5, షెఫాలీ వర్మ 2, శ్రీ చరణి ఒక్కో వికెట్ తీశారు. ఫైనల్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసి రెండు కీలక వికెట్లు తీసిన షెఫాలీ వర్మకు ప్లేయర్ ఆఫ్ దిమ్యాచ్ అవార్డు వచ్చింది. ఇక టోర్నీలో అత్యధికంగా 22 వికెట్లు తీసిన దీప్తిశర్మకు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ వచ్చింది.

**ఈ విజయం భవిష్యత్తు ఛాంపియన్లకు స్ఫూర్తి: ప్రధాని మోదీ**

బౌలింగ్‌లోనూ అదరగొట్టిన దీప్తి శర్మ, షెఫాలీ.. భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాకు తొలి వికెట్‌కు 51 పరుగులు చేసింది. తజ్మిన్‌తో కలిసి కెప్టెన్ లారా మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అయితే 9.3 ఓవర్ల వద్ద పరుగు తీసే క్రమంలో అమన్‌జోత్ కౌర్ అద్భుతమైన త్రోతో తజ్మిన్ రనౌట్‌గా వెనుదిరిగింది. అనంతరం వచ్చిన అన్నెకె బోష్‌ను శ్రీ చరణి బోల్తా కొట్టించింది. 62 పరుగుల వద్ద ఎల్బీగా వికెట్ల ముందు దొరకబుచ్చుకుంది. దీంతో దక్షిణాఫ్రికా స్వల్ప తేడాతో రెండు వికెట్లు కోల్పోవడంతో ఒత్తిడిలోకి వెళ్లింది. అయితే సునె లూస్‌తో జట్టు కట్టిన వోల్వార్ట్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. ఈ క్రమంలో 114 పరుగుల వద్ద షెఫాలీ బౌలింగ్‌లో సునె (25: 31 బంతుల్లో 4 ఫోర్లు) ఔటైయింది. స్వల్ప తేడాతో మారిజానె కాప్ (4)ను సైతం షెఫాలీ వర్మ ఔట్ చేసింది. 23వ ఓవర్ తొలి బంతికి రిచా ఘోష్‌కు క్యాచ్ ఇచ్చి కాప్ వెనుదిరిగింది. దీంతో ఆ జట్టు కష్టాల్లోకి జారుకుంది. ఆ తర్వాత వచ్చిన సినాలో జఫ్తా (16) దీప్తి బౌలింగ్‌లో ఔటైంది. దీంతో ఆ జట్టు 148 పరుగులకు సగం వికెట్లు కోల్పోయి తీవ్ర ఒత్తిడిలోకి జారుకుంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అన్నెరి (35: 37 ఒక ఫోర్, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడింది. లారా, అన్నెరి కలిసి ఆరో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలో 39.3 ఓవర్ల వద్ద దీప్తి బౌలింగ్‌లో అన్నెరి బౌల్డ్ అయింది. మరోవైపు 96 బంతుల్లో కెప్టెన్ లారా శతకం చేసింది. అనంతరం వోల్వార్ట్ దీప్తి బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. దీంతో దక్షిణాఫ్రికా ఓటమి ఖరారైంది. అనంతరం మరో 26 పరుగులు చేసి సౌతాఫ్రికా చివరి మూడు వికెట్లు కోల్పోయి 246 పరుగులకు ఆలౌటైంది.

**షెఫాలీ, దీప్తి దూకుడు..**



ఓపెనర్లు మంధాన, షెఫాలీ ఆరంభం నుంచి నిలకడగా ఆడి భారత్‌కు శుభారంభం అందించారు. హాఫ్ సెంచరీ ముంగిట స్మృతి ఔటైంది. దీంతో తొలి వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అదే ఓవర్‌లో షెఫాలీ అర్ధ శతకం (49 బంతుల్లో) అందుకుంది. తర్వాత జెమీమాతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది షెఫాలీ. సెంచరీ దిశగా సాగుతున్న ఆమెను అయబొంగా వెనక్కి పంపింది. కాసేపటికే జెమీమా కూడా పెవిలియన్ చేరింది. ఈ దశలో దీప్తి, హర్మన్‌ప్రీత్ కౌర్ నాలుగో వికెట్‌కు 52 పరుగుల భాగస్వామ్యం అందించారు. మ్లాబా బౌలింగ్‌లో కౌర్ క్లీన్‌బౌల్డ్ అయింది. అమన్‌జ్యోత్‌ను డి క్లెర్క్ ఔట్ చేసింది. దూకుడుగా ఆడిన రిచా ఘోష్ అయబొంగా వేసిన 49 ఓవర్‌లో ఔట్ కాగా.. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి దీప్తి రనౌటైంది. రిచా ఘోష్ (34; 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడింది. జెమీమా రోడ్రిగ్స్ (24), హర్మన్‌ప్రీత్ కౌర్ (20), అమన్‌జ్యోత్ కౌర్ (12) పరుగులు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అయబొంగా ఖాకా 3, మ్లాబా, క్లో ట్రయాన్, నడిన్ డి క్లెర్క్ ఒక్కో వికెట్ తీశారు.







Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in